



**లేడీ డాక్టర్ సంధ్య ఒక్కగానొక్క కొడుకు బాబులు తీవ్రమైన జ్వరంతో అపస్మారకంలో వున్నాడు. రాత్రంతా ఫిట్సు వస్తున్న బాబుదగ్గర నిద్రాహారాలు లేకుండా అచేతనంగా వుండిపోయింది ప్రొద్దున్న పరిస్థితి ఆశాజనకంగా లేదు. శలవు, మెడికల్ అడ్వైజ్‌కు వచ్చింది సంధ్య**

ఫామిలీ ప్లానింగ్‌తో కలిసి వంద పడకలున్న హాస్పిటల్ అది. ఆ తాలూకాలోనే కాదు-ఆ జిల్లాలోవున్న తాలూకా హాస్పిటల్స్ అన్నిటికన్నా చాలా పెద్ద హాస్పిటల్ అది. అన్ని పరీక్షలూ చెయ్యటానికి లాబొరేటరీ-దానికి ఇద్దరు అసిస్టెంట్సు వున్నారు. పెద్ద బ్లడ్‌బ్యాంక్ వుంది. బ్లడ్ బాటిల్స్‌లో ప్రిజర్వ్ చెయ్యటమే కాకుండా సెలైన్ బాటిల్స్-డెక్స్ట్రోజ్ సెలైన్ బాటిల్స్ ఇరవైనాలుగంటలూ తయారు చెయ్యటానికి ఒక బ్లడ్ బ్యాంక్. అందులో క్రమతప్ప సుళువనేదే ఎరుగని శ్రీరంగయ్య అనే నమ్మకమైన అనుభవజ్ఞుడూ వున్నాడు. అదిలేక-ఎక్సరే యూనిట్ వుంది. ఎమర్జెన్సీ ఎక్సరేస్-ఏ మాత్రం ఆలస్యం జరక్కుండా-డాక్టర్స్‌కి అందజేయ్యబడుతూ వుంటాయి.

చుట్టుపక్కల అనేక ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కి, ఎన్నో పల్లెటూళ్ళకి-కేంద్రస్థానం అది. అందుకే విధీ విరామం లేకుండా సీరియస్ కేసులు వచ్చిపడుతూ వుంటాయి. అంతే కాదు - ముఠాతత్వాలకూ-రాజకీయ కక్షలకూ-ప్రాంతీయ తగాదాలకూ ఆటపట్టయిన అనేక ప్రాంతాలతో ఈ ప్రాంతం ముడిపెట్టుకుని వుంది. కొట్లాట కేసులకి పోస్టుమార్టంలకి కొదవలేదు.

ఇరవైనాలుగ్గంటలూ ఆరోగ్యమనే పదార్థాన్ని మర్చిపోయి-హాస్పిటల్ కోసం అర్రు పెట్టినా-ఆత్మతృప్తనేది మర్చిపోయారు

అది ఏ మనిషైనా కోరుకునే కలిసిన అదృష్టం.

అది లేని వారా హాస్పిటల్లో డాక్టర్స్‌ను-చీఫ్‌దాకా వున్నారు.

ప్రొద్దున ఎనిమిది నుంచీ అసలు పని మొదలౌతుంది.

వందలాదిగా రోగులు బార్లు తీర్చి నిలబడి వుంటారు. ఒక్క నిముషం సీనియారిటీని కూడా వాళ్ళు వొదులుకోటానికి సిద్ధంగా వుండరు. తన వెనుక వాళ్ళకి డాక్టర్ని చూసే అవసరం ఎంతవున్నా సరే-కాస్తకూడా ముందుకు జరగనివ్వకుండా వొంటి కాలిమీద లేచి వోపికున్నంత వరకూ అరిచేస్తారు. క్యూని అదుపు చెయ్యటం కష్టమైపోతోంది. ఇద్దరు ముగ్గురు వార్డ్‌బాయిస్‌క్కూడా తలకుమించిన పనిగా వుంది.

"చచ్చిపోతున్నాం బాబూ ఈ వెధవ గవర్నమెంట్ హాస్పిటల్‌కొస్తే లేని రోగాలుకూడా పట్టుకునేట్టున్నాయి. గంటన్నరైనా ఒక్క క్యూ ముందుకు కదిలి చావరేం—"

అట్లా అంటున్న పెద్దమనిషి దిట్టంగా ఆరోగ్యంతో నిగనిగలాడుతున్నాడు. కడుపునిండా భోజనం కానిచ్చి బుగ్గన కిళ్ళీ బిగించి వీలున్నప్పుడల్లా ఒకడుగు ముందుకువేసి తపుక్కున ఉమ్మేస్తూ తన స్థానాన్ని వదల పరమసుఖంగానే వున్నాడు

అతని వెనుక ఎముకలు పొడుచుకొచ్చి ఎండిపోయిన చర్మంతో బిగుసుకుపోయి, గాలిలో పెట్టిన దీపంలా ఇప్పుడో కాసేపటికో అంటున్నట్టున్న అర్భకుడ్ని వోరగా ఆరారగా చూస్తూనే వున్నాడు కానీ దయతల్చి కనీసం తన ముందుస్థానం అతనికిచ్చే ప్రయత్నంలో కూడా లేడతను.

"బాబూ-ఊపిరాడట్లా-కాసింత ఎనకమూల కొస్తారా...."

ఆ భారీ శరీరం వెనుకవున్న గాలికూడా బంధించుకుపోయినట్లే ఉక్కిరి బిక్కిరౌతూ జాలిగా అడిగాడు నమ్మకం లేకపోయినా కస్సుమన్నాడా పెద్దమనిషి.

"ఏమిటే-సమితి ప్రెసిడెంట్‌ని నా ఖర్మ గాలి క్యూలో నిలబడాల్సొచ్చిందిగాని...—పాత మెడికలాఫీసరుంటే- ఈ చిన్న డాక్టరు దగ్గర ఇట్లా నిలబడే వాడినా-దారస్తపు వాడు దొరకబట్టే...—" కసితీరా కొత్త మెడికల్ ఆఫీసర్ని తిట్టుకున్నాడు.

"...అవతల ఎన్ని పన్లునాకూ.... మీలాంటోళ్ళా ?" మరింతంగా భారీ విరుచుకున్నాడు

తన నీడ పడినంత మేరా ఎవరికీ ఊపిరాడక పోయినా పట్టకదారు ఖద్దరు ఉత్తరీయంతో 'ఉష్ణ' మంటూ మొహం మెడా తుడుచుకున్నాడు.

అవతల క్యూ పెరిగిపోతోంది.

మరోవైపున ఆడవాళ్ళ లైనుంది.

రోజూ హాస్పిటల్ మొహంచూస్తేనేగానీ తోచనివాళ్ళు అందులో చాలామంది వున్నారు.

భర్తలు ఇళ్ళు దాటాక ఇంటిపన్లు చక్కబెట్టుకుని- ఏ రకమైన నొప్పిని ఏ రకంగా చెప్పాలో ఆలోచించుకునే వాళ్ళూ,—

మూడు రూపాయలైనా పెట్టి రిక్షాలో రాగల స్తోమతవుండీ పావలా మందులకోసం బారులు తీర్చిన వాళ్ళూ—

అందరికీ లోకువైనవాళ్ళూ-అతి తేలిగ్గా నిందించతగ్గవాళ్ళూ-కంటితో చేతితో అందుబాటులో వున్నవాళ్ళూ ఒక్క డాక్టర్లే కనుక- ఏ రకమైన రాయిని లేదా రాళ్ళను ఏ రకంగా విసరాలా-అటువంటి అవకాశం ఎప్పుడు ఎలా వస్తుందా అని శవంచుట్టూకూర్చున్నరాబందుల్లా ఎదురు చూస్తున్నవాళ్ళూ,—

అవకాశమొస్తే రాష్ట్రపతి లెవెల్దాకా కంప్లయింట్ ఇవ్వటానికి సిద్ధంగా-లేనిపోని ఆవేశాన్ని బలవంతంగా తెచ్చుకుంటూ కారణాలు వెతుక్కుంటున్నవాళ్ళూ.

ఎంతోమంది అవకాశ వాదుల వేడి ఊపిర్ల మధ్యన నిజంగా కమిలిపోతున్న నిజమైన రోగులూ—

అలా-అలా క్యూ పెరిగిపోతూనేవుంది.


రణగొణ ధ్వనితో వాతావరణం హోరెత్తిపోతోంది.

"డాక్టర్లంతా సచ్చారా ఏం?—లోపలొకావిడే సూత్తోంది"

"అదీ ఇసయం-ఈ లెక్కన తెలవారుద్ది"

"ఇంటోడు అటెల్లగానే వచ్చా-ఈ వద్దెలో సిక్కుకుపోయానే ఎదవ గొడవా" కండలు వెలు కొచ్చిన ఒక వస్తాదులాంటి ఆడది-కొప్పు సవరించుకుంటూ అసహనంగా ముందువాళ్ళని తోస్తోంది.

"అయ్యో....అయ్యో....గర్భిణీస్త్రీ చచ్చుందును. కాస్త సరిగ్గా నిలబడమ్మా లోపలుంది




డాక్టరమ్మ ఒక్కతే-ఇటూ అటూ జనం ఆరొందల పిల్లరున్నారు- ఆవిడమటుకు మనిషి కాదూ—"

ఆయాని ఎవరో విసురుగా తలుపుకేసి తోశారు.

ఆ తొక్కిడిలో ఉక్కిరి బిక్కిరై పోయింది ఆయా! డాక్టర్ని సమర్థించిన నేరానికి.

అంతలో మరో వైపు నుంచి ఇంకోవరస బారులు తీరుస్తోంది. వాళ్ళంతా గర్భిణీస్త్రీలు. ఆ రోజు శుక్రవారం.

"అమ్మగారొక్కరే వున్నారు...పాత కేసులు వెళ్ళిపొండి- క్రొత్త వాళ్ళుమటుకు కూర్చోండి—"

చెప్తున్న హెల్త్ విజిటర్ మీద ఖస్సుమన్నారందరూ—

"బావుంది శుక్రవారం గర్భిణీస్త్రీలరోజు. ఒక్కరున్నా ఆరున్నా చూడల్సిందే—"

"ఎంతో దూరం నుంచొచ్చాం. బయానా ఎవడిత్తారు? డాక్టరా? నీ తాతా?"

"చూడని కాడికి ఆ బోర్డెందుకూ?"

ఒక సంఘసేవిక 'గర్భిణీ స్త్రీలను చూచు రోజు శుక్రవారం' అన్న బోర్డును బలవంతాన పీకే ప్రయత్నం చేస్తోంది.

"ఈ భాగ్యానికే బోలెంత చారిజీలు పెట్టుకొచ్చాం—"

అందర్నీ శాంతిపరచటానికి శతవిధాలా ప్రయత్నిస్తోంది హెల్త్ విజిటర్.

"పాత కేసులకి ఐరన్ టాబ్లెట్లూ. అవసరమున్నవాళ్ళకి ధనుర్వాతం ఇంజక్షన్లూ నేనిస్తానమ్మా కొత్తవాళ్ళని వుండమన్నాకదా—"

ఒక్క అరగంటలో తారాస్థాయికి జేరిన పరిస్థితిని అదుపులో పెట్టే ప్రయత్నంలో-ఆఘమేఘాలమీద వస్తున్న మెడికల్ ఆఫీసర్ని మరో పెద్ద అవాంతరం అనుకోకుండా ఆపేసింది.

అదే బస్ ఏక్సిడెంట్—

క్షత గాత్రులూ- విపరీతంగా గాయపడ్డవాళ్ళూ బస్సులోంచి లోపలికి తీసుకు రాబడుతుంటే అవాక్కై నిలబడిపోయాడు మెడికల్ ఆఫీసర్. క్షణం మెదడు పనిచెయ్యలేదు. ప్రస్తుతం తన ఒక్కడి చేతులమీదే ఇన్ని కేసులు...—

మైగాడ్...—

సిస్టర్స్-వార్డ్‌బాయిసూ-క్షణాలమీద పిల్చినట్టు వచ్చేశారు

వాళ్ళందర్నీ లోపలికి తరలించాలంటే ఓ.పి లోంచే వెళ్ళాలి—అంటే ఈ పద్మ వ్యూహాన్ని ఛేదించాలి.

అతి కష్టంమీద వెనుక వరండాలోకి క్షతగాత్రులూ-గాయపడ్డవాళ్ళూ జేర్చబడ్డారు. చిన్న గాయాలకు సిస్టర్స్ కట్లుకట్టి ఇంజక్షన్లిస్తున్నారు కాళ్ళూ చేతులూ పోగొట్టుకున్న వార్ని మెడికల్ ఆఫీసర్ అర్జెన్సీని బట్టి వీరు సక్రమంగా అటెండవుతున్నారు—

"సర్ ...మీరొక్కరే ఎలా?"

అప్పటికే ఓ.పి. లో అలసిపోయిన లేడీ డాక్టర్ సహాయంచేసే ఉద్దేశ్యంలో సానుభూతితో అంది.

"ఫరవాలేదు డాక్టర్. ఐ కెన్ ట్రై టు మేనేజ్. ప్లీజ్ అటెండువర్ వర్క్—"

జూనియర్ కొలీగ్ కి భరోసాకోసం అలా అన్నాడేకానీ నిజానికి ముగ్గరు డాక్టర్లున్నా శక్తికి మించిన పనది.

అలాగే ఓ.పి.ని చూడటంకూడా.

"ప్లీజ్ డాక్టర్....—"

నీరసంగా నిలబడ్డ లేడీ డాక్టర్ని జాలిగా చూశాడు.

కారణం వుంది.

లేడీ డాక్టర్ సంధ్య ఒక్కగానొక్క కొడుకు బాబులు తీవ్రమైన జ్వరంతో అపస్మారకంలో వున్నాడు. రాత్రంతా ఫిట్సు వేస్తున్న బాబుదగ్గర నిద్రాహారాలు లేకుండా అచేతనంగా వుండిపోయింది. ప్రొద్దున్న పరిస్థితి ఆశాజనకంగా లేదు.

తన మూడేళ్ళ ముద్దు బిడ్డ మృత్యువుతో పోరాడుతుంటే-కన్నతల్లిగా కుమిలిపోతూ-డాక్టర్ గా జరగబోయేది ఊహించుకుంటూ అతి దారుణమైన మానసికస్థితిలో శలవుపెట్టడానికీ-మెడికల్ అడ్వైజ్ అడగటానికే వచ్చింది సంధ్య.

ఇద్దరు డాక్టర్స్ని డిపార్ట్‌మెంట్ పుష్కరాలకుపంపి వారంరోజులైంది. మరో డాక్టర్ తండ్రి చనిపోవటంవల్ల అంతకు ముందురోజే ఊరువెళ్ళాడు మరో డాక్టర్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్‌లో వున్నారు- ఈ పరిస్థితిలో పుట్టెడు దుఃఖాన్ని గుండెల్లో దాచుకున్న సంధ్య మెడికల్ ఆఫీసర్ సహకారంతో- మానవతా దృక్పథంతో ఒక గంటైనా పనిచేసి వెళదామని నిశ్చయించి ఓ. పి.కి వచ్చింది.

రెండు రోజులుగా కంటిమీద నిద్రలేదు.

ఖాళీ కడుపు ప్రేగుల్ని నొక్కేస్తోంది.

విస్ఫోటనతో తూలిపడబోతూ నిగ్రహించుకున్న సంధ్య విధి నిర్వహణలో తలదూర్చక తప్పలేదు.

"బాబుకి వక్కలు వెచ్చబడ్డాయమ్మా"

ఒక తల్లి ఆత్రంగా మూడేళ్ళబాబుని గుండెలకి హత్తుకుని ఓ. పి. టికెట్టిస్తోంది

సంధ్య కడుపులో పేగులు మెలితిరిగాయి.

"తన....తన బాబులు....అంత జ్వరంలో. ఫిట్సొస్తూ"

కంటి ముందు శూన్యం కళ్ళను పొడిచేస్తోంది.

"బాబుకి జ్వరమమ్మా...."

ఆ తల్లి అసహనంగా అరుస్తోంది.

"....జ్వరం.... జ్వరం...బాబుకిజ్వరం.."

చెవులు బ్రద్దలవుతున్నట్టుంటే- గుండెలు పగిలి నీ-బ్రతికున్నానన్న నిజం భయంకరంగా వుంటే- నిస్తేజంగా కూర్చుండి పోయింది సంధ్య.

బాబు పరిస్థితీ డాక్టరమ్మ పరిస్థితీ తెల్సిన ఆయా-సుజానమ్మా గబగబా టీ తెచ్చి కప్పులో పోసి సంధ్య పెదాల దగ్గర పెట్టింది.

"తాగండమ్మా....బాబు బావుంటాడు.... మీ కడుపు సల్లగా వుంటుంది....తాగండమ్మా"

పసి పిల్లకు పట్టినట్టు బలవంతంగా పడుతుంటే జనం అసహనంగా చూస్తున్నారు.

"ఒరి దేముడోయ్...రాత్రినుంచీ నడుం



## సంపాదన

డిటెక్టివ్ వెంకటాచలం దగ్గర అసిస్టెంట్‌గా పనిచేస్తున్నవీర్రాజు ఓస్మగ్లింగ్ కేసులో శతృవులస్థావరం ముందు మూడు రోజులు బిచ్చగాడి వేషంలోకూర్చున్నాడు

నాల్గోరోజు వెంకటాచలం దగ్గరికి వెళ్ళినవీర్రాజు తన రాజీనామాఇస్తూ ఇలా అన్నాడు.

మీ దగ్గిర ఆసిస్టెంట్ కంటే బిచ్చగాడే ఎక్కువ సంపాదిస్తున్నాడు. రోజూ ఆ వేషంలోనే ఇంక నా సంపాదన."

—కిషన (హైద్రాబాద్)



పట్టుకుపోయి చచ్చిపోతున్నా- రెండు గంట లైంది....నా ప్రాణం హరీ మంటుంది...."

ఎవరో లైన్లోంచి గావుకేక పెట్టారు.

"ఏం దుంపతెగ- ఆ లేడీ డాక్టర్ కెంత స్టైలూ ఇంటి దగ్గిర బాగా తినొచ్చుంటుందీ.... మళ్ళీ మధ్యలో ఇప్పుడు టీ-ఏం. ఈ ఓ. పి. అయ్యాక తాగకూడదూ ప్రాణంపోతుందా?"

"ఇంక నావల్ల కాదు....ఈ నడుం నొప్పితో నేనుంచోలేను...." అసహనంగా లైను చీల్చుకు ముందు కొచ్చాడతను.

"డాక్టరమ్మా మమ్మల్ని చూసేదేమైనా వుందా?"

గుక్కెడు టీతో వచ్చిన తాత్కాలిక సత్తువతో నిదానించి చూసింది సంధ్య.

"మేమూ మనుష్యులమే- అవతల మాకూ ఉద్యోగాలూ పెళ్ళాం పిల్లలూ వున్నారు....నేను ఆఫీసొదిలి నడుం నొప్పితోవచ్చి రెండు గంట లైంది...."

మరింత అసహనంగా ఓ.పి. చీటి సంధ్య ముందు విసిరేశాడా పెద్ద మనిషి.

అతనితో వాదించే వోపికలేదు

బాబు పేగుల్ని దొల్చేస్తుంటే అతనే మంటున్నాడో కూడా విన్పించటంలేదు- త్వర త్వరగా ఈ జనాన్ని పంపించెయ్యాలి.

అపస్మారకంలోవున్న బాబు దగ్గరకి.

వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ చిన్నగాఅంది.

"నొప్పెక్కడా?"

"నడుం మీద"

"ఎప్పట్నుంచీ?"

స్కెత్‌తో గుండెల్ని చూస్తున్న డాక్టరమ్మని చిరాగ్గా చూశాడతను.

"నొప్పి నడుంలో"

కానీ అన్ని పరీక్షలూ చెయ్యాలి ఎక్కడ నొప్పుంటే అక్కడ మాత్రమే చూడటం మామూలుగా వుంటే సంధ్య ఇలా అనేదే.

"ఈ పరీక్షలు చేయించండి...."

రన్ని పరీక్షలు వ్రాస్తుంటే ఎగతాళిగా నవ్వాడతను.

"అమ్మా—నాకు నొప్పి ఎక్కడో తెల్సా నడుంలో"

బైట వచ్చిప్పి ప్రైవేటు ప్రాక్టీసుతో చేయించుకునే ఈ పరీక్షలు- ఒక గవర్నమెంట్ డాక్టర్ ఊరికే చేయించుకోమని వ్రాస్తుంటే విలువ తెలియటంలేదు.

"ఈ బిళ్ళలు రోజుకి మూడువేసుకుని.... ఈ పరీక్షలు...." సగ్రుగ టికెట్ లాక్కుని బైట కొచ్చాడతను.

లాబ్ టెక్నీషియన్ అసహనంగావున్నాడు. భార్యమీద పోట్లాడికాదు.

ఏక్సిడెంట్ కేసులో ఇప్పటివాకా పనిచేసి రావటంవల్ల.

"అర్జెంట్‌గా ఈ పరీక్షలు చెయ్యి"

జబర్దస్తీగా అంటున్న అతనివంకా చీటీ వంకా చిరాగ్గా చూశాడు.

"చూడు బాబూ - ఇదేం అర్థంకాదు. అక్కడ కాళ్ళూ, చేతులూపోయిన వాళ్ళకి బ్లడ్ గ్రూపింగ్ చెయ్యటానికి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్ళాలి. అది అర్జంట్. నీదీ అర్జంటైతే ఇప్పుడే చేసేవాడ్ని".

వెళ్ళిపోతున్న టెక్నీషియన్ వంక నిప్పులు కక్కుతూ చూశాడతను.

"రాస్కెల్ .... ఎంతపొగరు .... అసలే హాస్పిటల్‌మీదే కంప్లెంట్ రాసిపారెయ్యాలి.... ముఖ్యమంత్రి మనోడని తెలీదు వీళ్ళకి...."

విసురుగా నడవటంతో నడుం కలుక్కుమంది.

మెడికల్ ఆఫీసర్ రూం చుట్టూ పోలీసులూ మందీ మార్బలం వున్నారు. రెండు సీరియస్ కేసుల్ని అర్జెంట్‌గా జనరల్ హాస్పిటల్‌కి పంపాలి.

ఆ తరువాత మిగతా కేసుల్ని తీరిగ్గా డీల్ చెయ్యాలి....క్రితం రాత్రి డాక్టర్స్ షార్టేజ్ వల్ల డ్యూటీచేసిన మెడికల్ ఆఫీసర్ వెంకట రమణకు నిద్రాలేకా కడుపులో ఏమీలేకా ఈ వత్తిడీ చికాకువల్లా చాలా నిస్పృహవుగా వుంది.

సిస్టర్ అందించిన టీ ఒక చేతో పట్టుకుని తను వ్రాసిన రిపోర్ట్ మరో చేత్తో పట్టుకు చదవబోతున్న వెంకటరమణ తృళ్ళిపడ్డారు.

"నాలాంటి వాడికే గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో గతిలేకపోతే సామాన్యుడి గతేం కాను?"

"తీవ్రంగా నడుం నొప్పి...అలాగే ఎన్ని గంటలు నుంచోగానో ఆ లేడీడాక్టర్ గుండె చూసి మొక్కుబడిగా నొక్క ముష్టి బిళ్ళలు పడేసి బ్లడ్ టెస్ట్ చేయించుకో మంటుందా?"

"..............."

"ఆ టెక్నీషియన్‌గాడు...వాడి కెంత పొగరు".

"...........,."

"ఇక్కడ మీరూ-అక్కడ ఆవిడా టీ సేవిస్తున్నారన్న మాట . —"

మెడికల్ ఆఫీసర్ కనుష భగ్గన మండింది.

"మీలాంటి డాక్టర్లని డబ్బుతో కొనగలం. కావాలంటే మినిష్టర్‌తో చెప్పి ఈ క్షణాలమీద ట్రాన్స్‌ఫర్ చేయించగలం. నాలాంటి లీడర్ విషయంలో ఇంత అశ్రద్ధనా?"

"మిస్టర్ నీకేం కావాలి?"

"నా పేరు చంద్ర.... లీడర్ని.... రేపీపాటికి పేపర్లో చూడండి.... ఎల్లుండీపాటికి-"

"యూ ఫూల్ గెటౌట్—"

శాంతమూర్తిగా పేరుపడ్డ మెడికల్ ఆఫీసర్ కళ్ళల్లో నిప్పులు కురిశాయి.

ప్రతీరోజూ కాకపోయినా చాలా తరచుగా జరిగే ఇటువంటి సంఘటనలకి డాక్టర్స్ అతీతులు కాలేక పోతున్నారు.

రోగులూ-రోగాలూ-పెరిగినంత వేగంగా వైద్యులకు ఉద్యోగావకాశాలు పెరగటంలేదు.

శక్తికి మించిన పనితో బాధ్యతలతో విరామ మెరుగని ప్రభుత్వ వైద్యుల వైపుకే ఎన్నో రాళ్ళు గురిపెట్టబడి వుంటాయి.

కృతజ్ఞత అవసరంలేదు

కనీసం అర్థం చేసుకునే మనస్తత్వాన్ని కూడా కోల్పోతోంది సమాజం—

సహనం మించకున్నాళ్ళు !!

అంకితం

(తలకు మించిన భారాన్ని మోస్తున్న నిజాయతీ పరులైన వైద్యులకి మాత్రమే) ✱



## లాస్

'మనిషి లాంటి దేవుడు' చిత్రం మంచి పబ్లిసిటీతో విడుదలయింది. బ్లాక్ మార్కెట్ చేసే భాగ్యరాజ్ మొదటి రోజు రెండో ఆటకి ఏభై టికెట్లు కొనేసి వాటిని అమ్మడానికి తన మనుషులను పంపాడు.

రాత్రి పదకొండింటికి చమటలు కక్కుకుంటూ వచ్చారు వాళ్ళు.

'ఏమయింది' అడిగాడు భాగ్యరాజ్

బ్లాక్ మాట దేముడెరుగు అసలు క్యూలోనే మనుషులు లేరు" అంటూ ఏభై టికెట్లూ భాగ్యరాజ్ చేతిలో పెట్టారు.

—కిషన (హైదరాబాద్)